19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 18 మార్చి 2025 పేజీలు : 8

### తైబజార్ రద్దు చేయాలని

## కలెక్టర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 17 :** రాయికల్ పట్టణం మున్సిపల్ పరిధిలోని రైతులు, రైతు కూలీలు ,తోపుదు బండ్ల చిరు వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు తై బజార్ రద్దు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. రైతులు, కూరగాయల విక్రయదారులు, రైతు కూలీలు,తోపుదు బండ్ల చిరు వ్యాపారులపై తై బజార్ చిట్టి వసువులతో ఆర్థిక భారం పడకూడదనే సంకల్పంతో మూడు దశాబ్దాల క్రితమే జగిత్యాల మున్సిపల్ పరిధిలో తై బజార్ చీటీ పన్ను భారం లేకుండా వసూళ్లు నిలిపివేసారని లేఖలో తెలిపారు. తై బజార్ రద్దు కోరుతూ రాయికల్ మున్సిపల్ కమిషనర్ లేఖ పంపినట్లు వివరించారు.

## విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

- ◆రైతుల కష్టాలను తెలుసుకోవాలి
- ◆తల్లిదండ్రులు సేంద్రియ కూరగాయలు కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలి
- ◆ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రోత్సహించాలి
- ◆కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 17 :** బిజినెస్ స్కిల్స్ మార్కెటింగ్ సరళిపై విద్యార్థులకు. సేంద్రియ కూరగాయల వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన విద్యార్థులు విద్యారంగంలో చక్కగా రాణిస్తూనే వ్యాపార రంగంలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మనం తినే ఆహారాన్ని అందిస్తున్న రైతుల కష్టనష్టాలను స్వయంగా తెలుసు కోవాలని సూచించారు. వారు ఎంతో కష్టపడితే మనకు పంట ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.సోమవారం కరీంనగర్లోని కాశ్మీర్ గడ్డ రైతు బజార్లో ప్రభుత్వ పాఠశాలల్లో పండించిన కూరగాయల తో విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటుచేసిన మోడల్ వెజిటేబుల్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కూరగాయల సంత జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జన్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కూరగాయల స్టాళ్లను సం దర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కూరగాయల విక్రయాల పై అను సరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిజినెస్ స్కిల్స్ ఉపయోగించి మార్కెట్లో అమ్మకాలు సాగిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించ వచ్చు అని పేర్కొన్నారు.దీంతోపాటు సేంద్రీయ పద్ధతుల వల్ల పండించిన కూరగాయల లాభాలను కూడా వినియోగదారులకు వివరించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంట ఉత్ప త్తులు, కూరగా యలను ఎక్కువగా వాడుకునేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఆర్గానిక్ పంట ఉత్పత్తుల ను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి కాన్సెప్ట్ తో వ్యాపార రంగంలో ప్రతిభ కనపరుస్తున్నారని ఇది నవ శకానికి నాంది పలుకు తుందని, అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రతిభను చూపాలని తమకు ఎవరు సాటి రారని నిరూపించాలని సూచిం చారు.విద్యార్థులు చదువుతోపాటు వ్యాపార రంగంలోనూ మెలకువలను నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకెళ్తే జీవితంలో అత్యుత్తమంగా స్థిరపడతారని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరిన్ని కొత్త కొత్త కాన్సెప్ట్ లతో వినూత్నమైన కార్యక్రమాలను చేపడతామని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. సేంద్రియ పద్ధ తుల వల్ల పండించిన కూరగాయలు ఆరోగ్యానికి

2లో

### ప్రజావాణి దరఖాస్తులను

## ప్రాధాన్యతతో పరిష్కరించాలి



◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యా దులు,వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయం గా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసల కు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నా రు.ఆర్జీలను ఎప్పటికప్పుడు

2లో

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబం ధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నాం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :** రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని, సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్‌కు సంబం ధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని తెలుగులో అందిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ జగిత్యాల సర్కిల్ సూపెరిం డెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగులో అందజే యడం వలన సులభంగా అర్థం అవుతాయని తెలిపారు.ఈ వివరాలు, రైతులకు వచ్చే ఎస్ఎంఎస్ లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చని, ఇలా ఇవ్వడం వలన రైతులకు అందించే మెటీరీయల్ లిస్ట్ పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుందన్నారు. ఎస్ఎంఎస్ కూడా తెలుగు లోనే పంపిస్తున్నామన్నారు. రైతులు గమనిం చాల్సిన విషయం ఏమనగా మీ పని గురించి ఎటువంటి సామాగ్రి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని ఏ పని కూడా చేయనవసరం లేదని ఎస్ఈ స్పష్టం చేశారు. పనికి కేటాయించిన ఏజెన్సీ వారు వచ్చి చేయవలసిన పనిని పూర్తి చేస్తారని పేర్కొన్నారు . రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా ఎన్పీడీసీఎల్ కంపెనీ చేపట్టిందన్నారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. విద్యుత్ అధికారుల పొలం బాట అని, ఈ కార్యక్రమంలో వంగిన స్థంబాలు, లూజ్ లైన్లను సరిద్దుతున్నామన్నారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం కూడా

2లో

## తైబజార్ రద్దు చేయాలని ప్రజావాణిలో వినతి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 17 :** రాయికల్ మున్సిపల్ కేంద్రంలో తై బజార్‌ను రద్దు చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,బత్తిని నాగరాజ్, రాకేష్ నాయక్,కసవేణి రాజేష్,బాపురపు రాజీవ్, గుమ్మడి సంతోష్,సాయికుమార్,కుశనపెల్లి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 17 :** కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొడిమ్యాల వాస్తవ్యులు చెన్న వసుంధర కుమారుడు సాయి రాజ్, కూతురు శృతిల కుటుంబం లక్ష్మీనారాయణ గారి జ్ఞాపకార్థం ఆలయానికి శాశ్వత చందా దారులుగా రూ.25, 116లను ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందించారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనముల తో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు, గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## చదువు మన తలరాతను మారుస్తుంది

**-మోటివేటర్ భాగ్యలక్ష్మి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 17 :** చదువు మన తలరాతను మారుస్తుంది అని ప్రముఖ మోటివేటర్ దీపం గ్లోబల్ ఫౌండర్ భాగ్యలక్ష్మి అన్నారు.సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు మన తలరాతను మారుస్తుందని ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో ఉపాధ్యాయులను గౌరవించాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా నిత్యం నేర్చుకుంటూ చదువుల్లో ఆటల్లో ముందుండాలి ఆమె అన్నారు. అలాగే మానసికంగా శారీ కంగా రు దృఢంగా ఉండాలని అందుకు ధ్యానం బాగా ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. పరీక్షల సమయంలో ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, తహసిల్దార్ వాసంతి, ఎంపీడీవో లలిత, ఎంపీ ఓ భాస్కర్ ఉపాధ్యాయులు నంబయ్య, గసిగంటి రమేష్, మల్లేశ్వరరావు, భరత్ కుమార్, సరళ, రాజేశ్వరరావు, ఈశ్వరయ్య, రేణుక స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**ఎంతో లాభదాయకమని, ప్రజలు తల్లిదండ్రులకు వీటి గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు.జిల్లా కలెక్టర్ స్వయంగా తన డబ్బులతో కూరగాయలను విద్యార్థుల నుంచి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్స్ అశోక్ రెడ్డి, శ్రీనివాస్, జన్య ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ సురేందర్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**కొత్త కాన్సెప్ట్‌కు జిల్లా కలెక్టర్ శ్రీకారం..**

**ఆకట్టుకున్న మోడల్ విజిటేబుల్ మార్కెట్..**

కరీంనగర్లో కాశ్మీర్ గడ్డ రైతు బజార్ అంటే తెలియని వారు ఉండరు. చాలా ఫేమస్ మార్కెట్. ప్రజలు వినియోగదారుల రద్దీ కూడా విపరీతంగానే ఉంటుంది.. కరీంనగర్ నలుమూలల నుంచి ప్రజలంతా ఇక్కడికే వచ్చి కూరగాయలు, వివిధ సామాగ్రిని ఇక్కడే కొనుగోలు చేస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రైతు బజార్ సోమవారం ఒక అరుదైన కార్యక్రమానికి వేదికగా నిలిచింది.. అదేంటంటే. సోమవారం ఉదయం ఇక్కడ ఒక వినూత్నమైన కొత్త కాన్సెప్ట్ తో కూరగాయల సంతను ఏర్పాటు చేశారు. ఈ కూరగాయల సంతను ఏర్పాటు చేసింది రైతులో గ్రామీణ ప్రాంత ప్రజలో కాదు.. మరి ఇంకెవరు ఏర్పాటు చేశారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు. మరి వీరెందుకు కూరగాయల ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చింది అంటే. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కొత్త కాన్సెప్ట్ తో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఎంపిక చేసిన 12 ప్రభుత్వ పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థిని విద్యార్థులతో కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డ రైతు బజార్లో మోడల్ విజిటేబుల్ మార్కెట్ (కూరగాయల సంత) ను ఏర్పాటు చేయించారు. ఈ మార్కెట్ ను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లాలోని కరీంనగర్ ధన్గర్ వాడి, ఆసిఫ్ నగర్, బూరుగుపల్లి, మానకొండూరు, నుస్తులాపూర్, కన్నాపూర్, నాగుల మల్యాల నగునూర్, జంగపల్లి, చెల్పూర్ కొత్తపల్లి, హుజురాబాద్ బాలుర బాలికల ప్రభుత్వ పాఠశాలల నుంచి దాదాపు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బిజినెస్ స్కిల్స్, మార్కెటింగ్ సరళి, కూరగాయల విక్రయం, కొనుగోలు, మెలకువలు, మార్కెట్ ను అంచనా వేయడం, వినియోగదారులను ఆకట్టుకునేలా వ్యవహరించడం, రైతులు పడుతున్న కష్టనష్టాలను తెలుసుకునేందుకు కలెక్టర్ వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. కూరగాయల సంతను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూరగాయలు విక్రయిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించారు.కూరగాయల రేట్లు, డిస్కౌంట్ ఇస్తున్న వైనం, నగదుకు సంబంధించిన లెక్కలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో బిజినెస్ స్కిల్స్ పెంపొందించేలా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.వ్యాపార రంగంలో నైపుణ్య అభివృద్ధి పెంపొందించుకుంటున్నారని కితాబు ఇచ్చారు. విద్యార్థులు సంతృప్తి కరంగా జవాబులు ఇవ్వడంతో కలెక్టర్ వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. కూరగా యల విక్రయంపై వినియోగదారులను ఆకట్టుకునే రీతిలో ఏమేం చర్యలు తీసుకోవాలో స్వయంగా కలెక్టర్ అవగాహన కల్పించారు. ప్రతి స్టాల్ ను సందర్శించి కూరగాయల రేట్లు వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా తన డబ్బులతో కూరగాయలను విద్యార్థుల నుంచి కొనుగోలు చేశారు. అదేవిధంగా డి ఈ ఓ జనార్దన్ రావు, విద్యాశాఖ అధికారులు కూడా కూరగాయలను పర్చేజ్ చేశారు. అక్కడికి వచ్చిన కలెక్టరు అధికారులు ప్రజలను కట్టుకున్న రీతిలో విద్యార్థులు కూరగాయల అమ్మకాలు సాగించారు. సేంద్రియ పద్ధతులతో పాఠశాలల్లో పండించిన కూరగాయలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా పండించామనే అంశాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఈ విధంగా పండించిన కూరగాయలు ఆరోగ్యానికి కూడా చాలా మంచివని ప్రజలకు సూచించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఒకవైపు విద్యార్థులకు బిజినెస్ స్కిల్స్, మార్కెటింగ్ సరళి, మరోవైపు ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడే సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయల విక్రయంపై విద్యార్థులతో మార్కెట్ ఏర్పాటు చేయించడం జిల్లాలోనే రికార్డు

## ప్రతి విద్యార్థి శ్రద్దతో చదివి పాఠశాలకు గుర్తింపు తేవాలి




**-ఎంఈఓ విజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 17 :** ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ .. నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అనుభవం గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. పాఠశాలలో రాష్ట్రస్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజయకుమార్ అన్నారు. నేడు ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రముఖ పోటివేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సంపాదిం చాలని ఆమె అన్నారు.పరీక్షల సమయంలో గానీ ఇంట్లో ఉన్న సమయంలో గానీ ఫోను ఉపయోగించే రాదని ఆమె విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాసంతి ఎంపీడీవో లలిత ఎంపీ ఓ భాస్కర్ అలాగే ఉపాధ్యాయులు జి. సరళ రాజేశ్వరరావు,ఈశ్వరయ్య, సతీష్, ఎస్ నంబయ్య, రజిత కుమారి, భరత్ కుమార్, శంకర్ ,మల్లేశ్వరరావు, రమేష్ ,నఫీజ్ అబ్దుల్ బాషా అబ్దుల్ కలీఖ్ ,రేణుక ,స్రవంతి, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అతిథులకు మెమొంటో అందజేసి సత్కరించారు.



## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ లు మధుసూధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**చేపట్టడం జరిగిందని ఇందులో రైతులకు విద్యుత్ పట్ల అతిజాగ్రత్తగా వ్యహరించాలని ఎట్టి పరిస్థితిల్లో స్వం తంగా విద్యుత్ పనులు చేయకూడదని ఆవగాహన కల్పిస్తున్నామని వివరిం చారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, ఎల్లప్పుడూ అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలైతిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.4 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి దాసరి కల్పన**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) మార్చి 17 :** పెద్దపల్లి జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 96.4 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్ / ఎక్నామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (5500) మంది హాజరు కావాల్సి ఉండగా, (5304)మంది హాజరు కాగా,(196) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 96.4 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :** జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణన్ని బ్రహ్మర్శి తీగుళ్ల విషు శర్మ ఘనంగా నిర్వహించారు. ఆలయ ధ్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో వేద బ్రాహ్మ నోత్తములు జరిపించగా మహిళలు, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శివనామా స్మరణ చేస్తూ తిలకించారు. రెండు రోజుల పాటు జరిగిన వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండరిట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ కమిటీ, ట్రస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు ముగియి. అమ్మవారిని భక్తులు, సుహాషినిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు సోమవారం దేవాలయంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధనంవంటి కార్యక్రమాలు నిర్వహించిన పండితులు శివ పార్వతుల కల్యాణన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు, ట్రస్టీ సభ్యులు వుటూరి శ్రీనాథ్, పాంపట్టి రవీందర్, జిల్లా ప్రభాకర్, మార రాజేశం, వుటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, అర్చన, వనజ, మహేందర్, భక్తులు,మాతలు పాల్గొన్నారు.

# పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు

**-మున్సిపల్ అధికారులపై చర్యలకై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు**



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :**

జగిత్యాలలో గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారని అధికారులపై చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు.ధర్మపురి రోడ్డులో 1వార్డులో సర్వే నెం.62లో ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మునిసిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు. ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1వ 2025న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఇంటి యజమాని అయిన ఏనుగుల రాజ మల్లయ్య ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడానికి ఫోర్జరీ పత్రాలను సృష్టించి అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడి వేరే వారి ఖాళీ స్థలాన్ని తన భూమిగా చూపించి నూతనంగా భవన నిర్మాణ అనుమతులు తీసుకున్నాడు.ఆ భవనాన్ని పిల్లర్లు కూడా లేకుండా నిర్మించాడని దాని ద్వారా రానున్న రోజుల్లో వర్షాల వల్ల గాని భూకంపం వల్ల గాని తన ఇంటిపై కూలిపోయే ప్రమాదం ఉందని ఆస్తి నష్టం మరియు తన కుటుంబ సభ్యుల ప్రాణ నష్టం కలిగే ప్రమాదం పొంచి ఉందని దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు.ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇలా ప్రభుత్వాన్ని మున్సిపాలిటీని తప్పుద్రోవ పట్టిస్తే మరి సామాన్యులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించానన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి, రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను ప్రజావాణి కార్యక్రమంలో కోరగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, అధికారులను అవినీతికి ప్రేరేపించి త్రప్పుదోవ పట్టించిన ఏనుగుల రాజమల్లయ్య పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారని తెలియజేశారు.

# నిందితులందరిని రిమాండ్ చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఇటీవలే గుర్తుతెలియని వ్యక్తులు అవమానించే విధంగా వ్యవహారించారని, దాడి చేసిన నిందితులను గుర్తించి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నలుగురు నిందితుల్లో ఒక నిందితుడిని మాత్రమే రిమాండ్ చేశారని, మిగతా ముగ్గురిని కూడా రిమాండ్ చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా అంబేద్కర్ సంఘ నాయకులు జగిత్యాల డిఎస్పి రఘుచందర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మేడిపల్లి ఎంపీపీ ఇజ్రాయిల్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, బీఎస్పీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి సంపత్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్, కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి, మండల అధ్యక్షులు బంగారు దీపక్, దాసరి సతీష్, బెక్కెం శంకర్ ఎవుసం గంగాధర్, ధోనిపాల శంకర్, మైతపూర్ ప్రకాష్,మారంపల్లి రవి, వాళ్ళంశెట్టి శివ, ఉరుమడ్ల లక్ష్మణ్, మారంపల్లి రవీందర్, మోర్తాడు రాజశేఖర్, ఇప్పల భూమయ్య, తడగొండ భూమయ్య,రాజయ్య, సింగరపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 22 గొర్రెలు మృతి



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మార్చ్ 17 :** వెంపెట్ గ్రామములో రాచర్ల అంజయ్య కు చెందిన గోరెళ్లు 22 కుక్కల దాడిలో చనిపోయాయి,మరియు 6 గోరెళ్ళనుగాయపరిచినాయి.ఇట్టి విషయం తెలువగానే పశువైద్యకారులకు,రెవన్యూఅధికారులకు,ఎంపీడీఓ కు తెలిపి ప్రభుత్య పరంగా ఆదుకునేవిధంగా ప్రయత్నం చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అల్లూరి మహేందర్ రెడ్డి హామీ ఇచ్చినారు.వీరి వెంట పశువైద్యకారిని డి ఆర్ మనీషా,మండల రెవన్యూ అధికారి కాంతయ్య,పశువైద్య సిబ్బంది బి రవి, ఎస్ రమాదేవి, బి మోహన్, బి బుమాచారి,రైతులు రాములు,బద్దం స్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి ,మార్చ్ 17 :** ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి జరగనున్న సందర్భంగా పట్టణంలోని ఆరు అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కు కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు బర్ల సాయన్న, ఉపాధ్యక్షులు బాల్క శంకర్రావు, బడే లక్ష్మణ్ లు వినతి పత్రం అందించారు.

## మరమ్మతు పనులకు భూమిపూజ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 17 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామలను అభివృధి చేసుకుందామని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు పేర్కొన్నారు. సోమవారం పలు అభివృధి పనుల భాగంగా మండలంలోని ఆత్మకూరు గ్రామంలో రూ.19లక్షలతో చెరువుకట్ట మరమ్మతు పనులు, రూ.15లక్షలతో సిసి రోడ్డు పనులకు గ్రామ నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం జగ్గాసాగర్ గ్రామంలో 3లక్షలు ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసి పలు సిసి రోడు పనులు ప్రారంభించగా రామలచ్చక్కపేట లో గుజ్జుల అపూర్వ గణేష్ కు వారి నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ 60,000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,జుంబార్తి కాశిం, లక్ష్మారెడ్డి,గంగాధర్,గణేష్,దిలీప్ గౌడ్ ప్రదీప్ రెడ్డి,జీవన్,భూమారెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌లో 6కోట్ల అవినీతి పచ్చి అబద్ధం

**-నిజాలు నిగ్గు తేలుద్దాం**
**-బహిరంగం చర్చకు సిద్ధం**
**-రేపటిలోగా బదులివ్వాలని రసమయికి సవాలు**
**-ఎమ్మెల్యేపై రసమయి వాఖ్యలు ఆక్షేపణీయం**
**-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతల ధ్వజం**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 17 :** మానకొండూర్ శాసన సభ్యునిపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణ లోని మీటింగ్ హాల్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రసమయి వ్యాఖ్యలు, ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు.

**బహిరంగ చర్చకు రావాలి : అల్లూరి శ్రీనాథ్ రెడ్డి**

మానకొండూర్ నియోజకవర్గానికి సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రూ. 6.70 కోట్ల మేరకు అవినీతి జరిగిందని రసమయి చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఖండించారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, ఆధారాలతో వచ్చి ఆరోపణలను నిరూపించమని ఆయన సవాల్ విసిరారు. రేపటిలోగా బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పాలని ఆయన రసమయిని డిమాండ్ చేశారు. ఇల్లంతకుంటలో ఒకరి పేరుతో వచ్చిన చెక్కును అదే పేరుగల వ్యక్తి ఖాతాలో జమ అయిన విషయం వాస్తవమేనని, ఈ ఒక్క సంఘటనను దృష్టిలో పెట్టుకొని చెక్కుల పంపిణీలో భారీగా అక్రమాలు జరిగినట్టు ఆరోపించడం సరికాదన్నారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధ్యులపై చర్య తీసుకొని లబ్ధిదారునికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 15వ తేదీన ఇల్లంతకుంట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ మేరకు పోలీసులు కేసు కూడా నమోదు చేసినట్టు చెప్పారు. సీఎంఆర్ఎఫ్ కింద భూపాలపల్లిలోని సురక్ష హాస్పిటల్, జమ్మికుంటలోని సురక్షా హాస్పిటల్, హైదరాబాద్ లోని అంకిత్ హాస్పిటల్ నుంచి ఎక్కువ అర్జీలు పెట్టి సొమ్ము చేసుకున్నారని రసమయి చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు.అంకిత్ హాస్పిటలకు సంబంధించి 12 మంది లబ్ధిదారులు మాత్రమే క్యాంపు కార్యాలయంలో ఫైళ్లు సమర్పించగా, భూపాలపల్లి, జమ్మికుంట ఆస్పత్రులకు సంబంధించి ఎవరు కూడా క్యాంపు కార్యాలయంలో ఫైల్ సమర్పించలేదన్నారు. అవాస్తవాలను వ్యాప్తి చేయడం తగదని ఆయన పేర్కొన్నారు.

**ఎల్వోసీలపై రసమయి అవగాహనరాహిత్యం : మోరపల్లి రమణారెడ్డి**

ఎల్.ఓ.సీల విషయంలోనూ రసమయి బాలకిషన్ కనీస అవగాహన లేకుండా బాధ్యతారాహిత్యంగా తప్పుడు ఆరోపణలు చేశారని తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి విమర్శించారు. కేవలం నిమ్స్ లో చికిత్స పొందిన వారికి మాత్రమే ఎల్వోసీలు జారీ చేస్తారని, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి ఎల్వోసీలు ఇవ్వరని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా ఎల్వోసీల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రసమయి అసత్యపు ఆరోపణలు చేశారని ఆయన విమర్శించారు. ఎల్వోసీల మంజూరులో అవినీతికి తావు లేదని, పేషెంట్ వైద్య ఖర్చులు ముందుగా ఇచ్చిన ఎస్టిమేట్ ప్రకారం నిమ్స్ ఆస్పత్రికి ప్రభుత్వమే నేరుగా చెల్లింపులు చేస్తుందని, ఇందులో చేతులు మారే అవకాశం లేదన్నారు.అలాంటప్పుడు అవినీతి ఆస్కారం లేదని, ఈ విషయంలో రసమయి ఆరోపణలు పూర్తిగా అవాస్తమని రమణారెడ్డి పేర్కొన్నారు.

**రసమయి వెంట ఉన్నోళ్లూ కుక్కలేనా ? : అలువాల కోటి**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్లు పెట్టే పార్టీ నాయకులను రసమయి బాలకిషన్ కుక్కలతో పోల్చడాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి ఆగ్రహం వ్యక్తం చేశారు.తన వెంట ఉంటున్న బీఆర్ఎస్ నాయకులు కూడా కుక్కలేనా అని ఆయన రసమయిని సూటిగా ప్రశ్నించారు. ఎంతో మంది జీవితాలతో చెలగాటమాడిన రసమయి దళిత ప్రజాప్రతినిధినంటూ చెప్పుకోవడం సిగ్గు చేటని, ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల కాలంలో నియోజకవర్గం ఒక్క దళితుడినైనా ఉద్ధరించావా అని ప్రశ్నించారు. సొసైటీ చైర్మన్ కొనసాగుతున్నప్పుడు దళితుడైన తనను చైర్మన్ పదవి నుంచి తొలగించిందని నిజం కాదా అని ఆయన రసమయిని నిలదీశారు. రాజకీయ అవసరాల కోసం అంబేడ్కర్ సంఘాలను రసమయి చీల్చారని కోటి ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో కమీషన్లకు తెరలేపిందని రసమయి బాలకిషనేనని, దళిత బంధు పథకంలో లక్ష నుంచి 2 లక్షల వరకు కమీషన్లు పుచ్చుకున్నారని ఆయన ఆరోపించారు.

**కాలువలపై కనీస అవగాహన లేదు ? : ఊట్కూరి వెంకటరమణారెడ్డి**

రసమయి బాలకిషన్ కు కాలవలపై కనీస అవగాహన లేదని, పెద్ద లింగాపూర్ కాలువ వ్యవహారంతో ఈ విషయం తేటతెల్లమైందని ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల కాలంలో ఎందుకు కాలువ విషయం పట్టించుకోలేదని,సేకరించిన భూములకు పరిహారం ఎందుకు ఇప్పించలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.పెద్ద లింగాపూర్ కాలువకు సంబంధించి టోకెన్ ఉందని చెబుతున్న రసమయి ఆ టోకెన్ నెంబరు, ఎప్పుడిచ్చారో చెబుతే ఆ నిధులు మంజూరుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృషి చేస్తారని చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి కరీంనగర్ విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావడంపై వ్యంగ్య విమర్శలు చేయడం రసమయికి తగదన్నారు. ఈ సందర్భంగా సీఎంతో చర్చించిన అంశాలు గురించి ఎన్నికల కోడ్ దృష్ట్యా వెల్లడించరనే కనీస పరిజ్ఞానం లేకపోవడం శోచనీయమన్నారు. కవ్వంపల్లి అభ్యర్థన మేరకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సీఎం 200 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా చెప్పదల్చుకున్న అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, గోపు మల్లారెడ్డి, బి.రాఘవ రెడ్డి,మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, చింతల లక్ష్మారెడ్డి, చిరంజీవి, దుర్గాప్రసాద్, తిరుమల్ రెడ్డి, అలువాల కుమార్, భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యం, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత స్నేహితురాలి కుటుంబానికి అండగా మిత్రబృందం

**-పిల్లల పేరున 30 వేల ఎస్‌బిఐ బాండ్ అందజేత**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 17 :** కుటుంబ పెద్ద కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న10వ,తరగతి 2004 బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితురాలు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన సరిత కుటుంబానికి మిత్ర బృందం అండగా నిలిచి ఉదారత చాటుకుంది. తోటి స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకునేందుకు మిత్ర బృందం 30 వేల నగదును సేకరించి కుటుంబంలోని పిల్లల పేరున ఎస్ బి ఐ లో డిపాజిట్ చేసిన బాండ్ ను ఆదివారంవారి కుటుంబానికిఅందజేశారు.గతంలో ఇదే బ్యాచ్ కి చెందినబాధిత మిత్రుల కుటుంబాలకుఇదేవిదంగా ఆర్థిక సహాయం అందజేసి ఆదుకొన్నారు. తమమిత్రబృందంలో ఎవరికి ఆపద వచ్చినా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని 10 వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో తీసు కున్న నిర్ణయం మేరకు ఈ సహాయం కొనసాగిస్తున్నట్లు మిత్రబృందం తెలిపింది.దీనిలో భాగంగానే భర్తను కోల్పోయి ఇబ్బంది పడుతున్న మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు మిత్రులు పేర్కొ న్నారు. సామాజిక బాధ్యతను పెంచే మంచినిర్ణయంతో ముందు కు వెళుతున్నఈమిత్రబృందాన్ని పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు నీలం సంపత్, అశోక్ , వెంకటేష్, అప్సర్, పుష్పలత, పద్మ, సరిత, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షునికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చ్ 17 :** ఇటీవల మెట్ పల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పూదారి సుధాకర్ గౌడ్ ని ఈరోజు పలు పరిసర గ్రామాల సంఘ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పెరిమల్ల నారాయణ గౌడ్, కోలు శ్రీనివాస్ గౌడ్ ,చెక్కిళ్ల అంజాగౌడ్ ,అయ్యారు దశరథం, ఇల్లెందుల సురేందర్, అంగరవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని బిఆర్ఎస్ నిరసన



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏల్ఆర్ఎస్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎల్ఆర్ఎస్ స్కీంను రద్దు చేయాలని కోరుతూ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి భారంగం మారిన ఎల్ఆర్ఎస్ స్కీం ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే దశలవారీగా నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, సీనియర్ నాయకులు ఓడ్నాల మల్లేశం, నాయకులు స్తంభంకాడి మహేష్, ఆకుల రాజేష్ అనంతుల లక్ష్మణ్,అయ్యోరి వేణు, నక్క రాజేందర్ చిర్నేని నరసయ్య, వేముల నరేష్ చీపురిశెట్టి రాజన్న,కాసెట్టి విజయ్,బండారు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన ఏజిపి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 17 :** ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ గా నియమితులైన ఇమ్మడి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను క్యాంప్ కార్యాలయంలో సహచర న్యాయవాదులు, మిత్రులు,శ్రేయోభిలాషులతో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలయజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఇమ్మడి శ్రీనివాస్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామడుగు రాజేశ్,గడ్డం సత్యనారాయణ, బత్తిని ఇంద్రకరణ్, కాంగ్రెస్ నాయకులు వేముల రాజేశ్,చిపిరిశెట్టి రాజేశ్,అప్పం తిరుపతి, ఓజ్జల లక్ష్మణ్, గాజు సాగర్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

**-సంకటాలు తొలగించే సంకట హర చతుర్థి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మార్చి 17 :** వేదమంత్రాల కు నిలయం మంత్రపురి మంథనిలో గణనాథుడు ఘనంగా పూజలు అందుకున్నారు.పాల్గుణ మాసం కృష్ణ పక్షం సోమవారం రోజున సంకష్ట హర చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. దేవతలలో ప్రథమంగా పూజలందుకునే గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అలాంటి గణపతి ని సంకష్ట హర చతుర్థి రోజున దర్శించుకుంటే దైనం దిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం ఎంతో శుభదాయకం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి – బుద్ధి సమేతంగా కొలువుతీరిన మహా గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని సోమవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం చతుర్థి యొక్క ప్రత్యేకత. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు.ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైనగరిక( దూర్వాలు )సమర్పించడంఅలాగే21ఉండ్రాళ్ళుగాని, ఫలములు గాని నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్ష ప్రాధాన్యత. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదించి అమలు చేయాలి

**-జిల్లాలో అన్ని మండలాల్లో, నిరాహార దీక్షలు - నిరసన ప్రదర్శనలు - ధర్నాలు**
**-8వ రోజుకు చేరుకొన్న రిలే నిరాహార దీక్షలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 17 :**

11 శాతం కేటాయించి ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించి అమలుచేయాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయ నాయకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట టౌన్ అధ్యక్షులు బడుగు లింగయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరుకోన్నాయి.ఈ సందర్భంగా సోమవారం రగుడు బైపాస్ రోడ్ వద్ద డా" బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుండి డప్పుల ర్యాలీ తో దీక్ష శిబిరం వద్దకు చేరుకొని డప్పు చప్పుళ్లతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ అమలులోకి వచ్చేంత వరకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ,అన్ని మండలాల్లో, నిరాహార దీక్షలు – నిరసన ప్రదర్శనలు – ధర్నాలు కొనసాగించాలని ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి, ఎం ఎస్ ఎఫ్ అన్ని అనుబంధ సంఘాల నాయకులకు , కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్స్ సావనపెల్లి రాకేష్ మాదిగ, దొబ్బల ఆనంద్ మాదిగ తంగళ్లపల్లి మండల అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాదిగ ,అధికార ప్రతినిధి గుండు ప్రేమ్ కుమార్ మాదిగ చందుర్తి మండల కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ మాదిగ టౌన్ ప్రధాన కార్యదర్శి కత్తరపాక సంతోష్ మాదిగ సీనియర్ నాయకులు మంగళి చంద్రమౌళి మాదిగ సిరిసిల్ల రాజానర్సు మాదిగ బడుగు శ్రీనివాస్ మాదిగ కత్తర రాజయ్య మాదిగ లింగంపెల్లి శ్రీనివాస్ మాదిగ బడుగు రంగయ్య మాదిగ మినుప శ్రీనివాస్ మాదిగ వల్లంపట్ల రాజు మాదిగ సడిమెల అశోక్ మాదిగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి

# వేగంగా పరిష్కార మార్గం చూపాలి

**-ప్రజావాణి ఫిర్యాదులు :253**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 17 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తులను పెండింలో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధి కారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్య లను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 253 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధి కారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాను సందర్శించిన కమిషనర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సుల్తానాబాద్)మార్చి 17 :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ఈద్గాను మున్సిపల్ కమిషనర్ సోమవారం పరిశీలించారు.రాబోవు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఈద్గాను కమిషనర్ మమ్మద్ నియాజ్ సందర్శించారు. ఈనెల చివరన రంజాన్ వేడుకలలో భాగంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టే ఈగ స్థలాన్ని వారి సూచన మేరకు పరిశీలించి స్థలాన్ని శుభ్రపరచాలని ఈద్గాలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రార్థన సమయం వరకు శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు మమ్మద్ రఫీక్, సాజిద్, ఫారూఖ్, రఫీ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిధుల కొరతతో నిలిచిపోయిన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ

**-ఇప్పటికైనా ఇప్పించండి**
**-బిఎస్‌పి పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 17 :** వీర్నపల్లి మండలంలో మంజూరు చేసిన ఎస్సీ కార్పొరేషన్ నిధులు నిధుల కొరతతో సబ్సిడీ నిలిచి పోయిందని దీంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని బి ఎస్ పి పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ తెలిపారు.సోమవారం వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా 2020-21వ ఆర్థిక సంవత్సరం నుంచి బకాయిలు ఉండి గ్రౌండింగ్ పూర్తి చేసిన ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు ఇచ్చిన వినతి పత్రంలో ఆయన కోరారు.

## షేర్ అలీ బాబా దర్గా అధ్యక్షుడిగా వాజిద్ అలి బాధ్యతల స్వీకరణ



**చురకలు ప్రతినిధి, తిమ్మాపూర్, మార్చి 17 :** నగరంలోని తీగల వంతెన పక్కనగల హజ్రత్ షేర్ అలీ బాబా దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా నగరంలోని షాసహాబ్ మొహల్లాకు చెందిన ఎండి. వాజిద్ అలీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు ఎండి మాజీద్ అలి, నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ కి దర్గాకు సంబంధించిన తాళం చెవిని, మిగతా అంశాలను అప్పగించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ జమీర్ సమక్షంలో వాజిద్ అలీ, మాజిద్ అలీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సహకారంతో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ లకు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి కి, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనారిటీ సెల్ నాయకులకు, నూతన దర్గా కమిటీ పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### నీదాకా వస్తే గాని నొప్పి తెలవలేదా..

# నాడు దరువేసి నేడు చిందులా..



**-కేసీఆర్ కుటుంబంపై విషం చిమ్మినప్పుడు ప్రతిపక్ష హెూదాలో దరహాసం చేసిందెవరు?**

**-మీ కుటుంబం దాకా వస్తే గానీ తెలియలేదా?**

**ముఖ్యమంత్రి రేవంత్ తీరుపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆగ్రహం**

**చురకలు విలేఖరి చిగురుమామిడి, మార్చి 17 :** నీ దాకా వస్తే గాని నొప్పి తెలవలేదా రాజకీయాల్లో విలువలు భార్యా పిల్లలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇప్పుడు గుర్తుకొచ్చారా అని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వడిదల సతీష్ కుమార్ ప్రశ్నించారు. సోమవారం ఒక పత్రిక ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాక్షేత్రంలో ఉన్నవారిపై రాజకీయ విమర్శలు సబబే..అవసరమైతే విధానాలను ఎండగట్టడమూ సమంజసమే కానీ, వ్యక్తిగత దూషణలు.. మరీ ముఖ్యంగా కుటుంబ సభ్యులను సైతం ఈ రొంపిలోకి లాగి ఇష్టానుసారంగా నీచ ప్రచారానికి దిగడం దుర్మార్గం. మరి.. తెలంగాణ సమాజంలో ఈ 'సోషల్' పైత్యాన్ని నింపింది రేవంత్ రెడ్డి టీమేనని దుయ్యబట్టారు. అసలు ఎప్పటినుంచి, ఎవరిని లక్ష్యంగా చేసుకొని ఈ విష క్రీడ మొదలైంది? తెల్లారింది మొదలు బూతుపురాణమే ప్రాతిపదికగా ఉద్యమ నేత, అందులో ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న పెద్ద మనిషిని నోటికొచ్చినట్టు దూషించిన వారెవరో, బూతు భాషకు తందానా అంటూ దరువేసిందెవరనీ, పదేండ్ల పాటు సాగిన ఈవికృత ప్రచారం, ఇప్పుడు వెర్రితలలు వేస్తుండటంతో దానిపై చిందులేస్తున్నదెవరరో తెలంగాణ సమాజం ఆలోచన చేస్తుందన్నారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ అన్నట్టు సోషల్ మీడియాలో ఇలాంటి పోకడలను అరికట్టేందుకు అవసరమైతే చట్టాలను తీసుకురావాలి కానీ, అంతకుముందు తెలంగాణ సమాజానికి దీనిని అలవాటుగా మార్చిన పరిణామక్రమంపైనా విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో తెలంగాణను దేశంలోనే ముందంజలో ఉంచిన ఉద్యమ నేత, ముఖ్య మంత్రి హెూదాలో ఉన్నపుడు సైతం ఈ విశృంఖలత్వం కొనసాగిందన్నారు. ఇప్పుడు దీనిపై చిందు లేస్తున్నవారే నాడు ప్రతిపక్ష పార్టీలో ఉండి ఒక కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని సాగుతున్న విష ప్రచారంపై వికటాట్టహాసం చేసిన సందర్భాలున్నాయన్నారు. ఒక దశలో తన నోటితోనే బాడీ షేమింగ్కు దిగిన దాఖలాలూ కండ్లముందే కదలాడుతున్నాయని, నియంత్రణ కొరడా ఎంత అవసరమో, ఆదుస్సాంప్రదాయాన్ని వెన్నుతట్టి ప్రోత్సహించిన ఘనులెవరనేది కూడా తెలంగాణ సమాజానికి ఖుల్లం ఖుల్లా తెలియాలన్నారు. వాస్తవానికి ప్రజాక్షేత్రంలో ఉన్నవారిని వ్యక్తిగతంగా, అందునా వారి కుటుంబ సభ్య లను దూషించడమనేది అందరూ ఖండించాల్సిన అంశమేననీ, కాకపోతే ఈ క్రమంలోనే బాధ్యతాయుతమైన హెూదాలో ఉన్న వారి నుంచి వచ్చే పదజాలం కూడా సమా జంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందనే అంశాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు.

# లొంగిపోయిన నక్సలైట్‌కు పునరావాసం ఇప్పించండి

**-మేకలు కాస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు జీవిస్తున్న పీపుల్స్ వార్ మాజీ దలసభ్యుడు ఉత్తం శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 17 :** అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పిలుపుమేరకు 1993 సంవత్సరంలో ప్రభుత్వానికి లొంగిపోయి జన జీవన స్రవంతిలో అప్పటి సిరిసిల్ల డిఎస్పి శ్రీనివాస్ సమక్షంలో కలవడం జరిగిందని పీపుల్స్ వార్ మాజీ దళ సభ్యుడు వీర్నపల్లి మండలం అడవిపత్రి గ్రామానికి చెందిన ఉత్తం శ్రీనివాస్ అలియాస్ కనుకన్న సాగర్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఉత్తర తెలంగాణ పీపుల్స్‌వార్ పరిధిలోని కామారెడ్డి బాన్సువాడ బిచ్కుంద వివిధ దళాలలో దళసభునిగా పనిచేయడం జరిగిందని ఆ సందర్భంగా పోలీసులు నమోదు చేసిన పలు కేసుల విషయంలో కొన్ని సంవత్సరాల పాటు జైలు జీవితం గడుపుడం జరిగిందని అనంతరం వేలుపై విడుదలై ఇంటికి వచ్చిన తర్వాత సామాన్య జీవితాన్ని గడుపుతూ కోర్టుల చుట్టూ కేసుల విషయంలో తిరగడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఇప్పటివరకు లొంగిపోయిన నక్సలైట్లకు ఇచ్చే పునరావసం కింద తనకు ఎలాంటి ఆర్థిక సహాయంగాని ఉపాధి కల్పించ లేదన్నారు.తన తల్లిదండ్రులు తన పాలు కింద ఇచ్చిన ఎకరం వ్యవసాయ భూమిని కోర్టుల చుట్టూ కేసుల విషయంలో తిరగడానికి బ్రతకడానికి అమ్ముకోవడం జరిగిం దన్నారు.తన కుటుంబ పరిస్థితులు అంతంత మాత్రమే అయినందున తన భార్య సుగుణ గ్రామంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తుండగా తన పెద్ద కుమారుడు రాజు ఇంటర్ చదువు కోలేక మధ్యలో మానివేసి ఉపాధి కోసం అప్పులు చేసి ఇటీవలే దుబాయ్ దేశం వెళ్లగా రెండవ కుమారుడు శ్రావన్ 10వ తరగతి వరకు చదివి మేకల కాపరిగా పనిచేసు కుంటున్నామని ఆయన చెప్పారు.భూమిలేని నిరుపేదలై న గ్రామానికి చెందిన ఎస్సి కులస్తులతో తాను కూడా కలిసి ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిలో వరి పంట సాగు చేసుకుని దాని ద్వారా వచ్చే దిగుబడితో కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన చెప్పారు.లొంగిపోయిన నక్సలైట్లకు ఇచ్చే పునరావాసం కింద తన సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూమి ఆరేకరాలలో పట్టా ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అప్పటి ఎస్పీ అప్పటి జిల్లా కలెక్టర్ కూడా అట్టి ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి పట్ట ఇవ్వవచ్చునని అప్పటి ప్రభుత్వానికి వారు సిఫారసు చేశారని తనకు సర్టిఫికెట్ కూడా ఇచ్చారని అట్టి సర్టిఫికెట్ను విలేకరులకు ఆయన చూపించారు.అట్టి భూమి తన పేరిట పట్టా ఇప్పించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ఆయన స్వయంగా కలిసి విజ్ఞప్తి చేసినట్టు ఆయన తెలిపారు.పునరావసం క్రింద అట్టి ఆరేకరాల ప్రభుత్వ భూమి లో పట్టా ఇప్పించినట్లయితే మేకలను కాసుకుంటూ వరి పంట సాగుచేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటానని ఆయన జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీకి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 17 :** గ్రామాలలో పంచాయతీ పనులకు సొంత డబ్బులు పెట్టి ఇబ్బందులు పడుతున్నామని వెంటనే గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ బిఎస్ లతను పంచాయతీ కార్యదర్శుల సమైక్య టపిఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ సొంత డబ్బులు చెల్లించి గ్రామ పంచాయతీ పనులకు, పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లిస్తున్నామని గత 10 నెలలుగా గ్రామ పంచాయతీ లో నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు బి. వంశీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నరేష్, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థిని కరిచిన కుక్క

**-బాలికకు తీవ్ర గాయం**

**-ఆసుపత్రిలో చికిత్స**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 17 :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాల లో వున్న సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థినిని సోమవారం కుక్క కరిచింది. గేటు నుంచి లోపలికి వచ్చిన కుక్క గ్రౌండ్ లో వున్న విద్యార్థిని కరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. వీర్ణపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన గొట్టిముక్కల డేవిడ్ రాజు–కృపారాణి దంపతులకు చెందిన సువర్ణ (10) గురుకులంలో 5 వ తరగతి చదువుతుంది. కుక్క కాటుకు గురైన విద్యార్థిని ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించగా వారు ఆసుపత్రికి హుటాహుటిన చేరుకున్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాచ్మెన్ లపై చర్య తీసుకోవాలని బి.ఎస్.పి వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 17 :** ఎండాకాలం నేపథ్యంలో ఆర్టిసి డ్రైవర్లు, కండక్టర్లు, మిగతా సిబ్బంది ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ప్రారంభించారు. ఆర్టీసీ ఉద్యోగులు రోజంతా బస్సుల్లో వేడి వాతావరణం లో తిరుగుతుంటారని, వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్దేశంతో మజ్జిగ ప్యాకెట్లను అందించడం జరిగిందని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష్మయ్య, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సాదిక్ ఆలీ, ఆఫీసు సూపర్డెంట్ గంగారాం, ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సాగర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు దిక్కరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 17 :** ప్రభుత్వ ఉత్తర్వులు దిక్కరిస్తూ సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ జిల్లాలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు రెండు పూటల తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు. సానుకూలంగా స్పందించిన డీఈవో నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాజు, జోనల్ ఇంచార్జ్ నిఖిల్ , రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -సుందరగిరిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన బీజేపీ నాయకులు




**చురకలు విలేఖరి చిగురుమామిడి మార్చి 17 :** వేసవిలో ఎండలు రోజురోజుకు ఎక్కువగా అవుతుండడం తో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ సామాజికవేత్త,వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెఎస్ఆర్ అన్న చలివేంద్రాన్ని ప్రయాణికులు, ప్రజలు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు తెలిపారు.సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు జెఎస్ఆర్ సుందరగిరి గ్రామంలో వరుసగా నాల్గవ సంవత్సరం చలివేంద్రము కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అని అన్నారు.ఈ చలివేంద్రము ద్వారా చల్లటి స్వచ్ఛమైన మినరల్ వాటర్ ఉచితంగా అందిస్తున్నారని, ప్రజలు, బాటసారులు,ప్రయాణికులు చలి వెంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్,రమేష్,శరత్ కుమార్,మామిడి రమేష్, దినేష్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,బండి సందీప్,మామిడి అనిల్, పెసరు పర్శరాములు,అంజి,జంగా శ్రీనివాస్ రెడ్డి,రజనీకాంత్,అజయ్,వరుణ్,రాహుల్ ,సాయి,అజయ్,తిరుపతి,మధు,సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్య





### -టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 17 :** కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్?) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలి సారిగా బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్‌కు విద్యా రంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేసేలా ఆదేశించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు, పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తపస్ రాష్ట్ర బాధ్యులు గవర్నర్‌ను కలిశారు.

# లక్ష్మీనరసింహుడి ఉత్తర దిగ్యాత్ర





### -ఉసిరిక వాగు వద్ద పూజలు అందుకున్న స్వామివారు

**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 17 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గత పది రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్తర దిగజాత్ర వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారిని సేవలపై ఆసీనులు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా స్థానిక ఉసిరిక వాగు వద్దకు తీసుకెళ్లి ఉత్తర దిగ్యాత్రలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారిపొడిన మహిళలు కాలనీవాసులు మంగళహారతులతో స్వామివారిలకు ఘనంగా స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్,ఆలయ ఈఓ శ్రీనివాస్, ధర్మకర్తలు నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, గుడ్ల రవీందర్, పవన్ బొల్లారపు పోచయ్య అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నూతన కార్యవర్గం ఏర్పాటు




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 17 :** మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని ఆలయ వ్యవస్థాపకులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సోమవారం 29వ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణ కమిటీ అధ్యక్షులుగా గంగుల వివేక్, అధ్యక్షులుగా దొమ్మటి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు గా అంకతి భరత్ కుమార్ ,కార్యదర్శిగా ఉజ్జగిరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా చిలమంతుల శివ, కోశాధికారి గా బండారి మారుతి , కార్యవర్గ సభ్యులుగా బురా ప్రసాద్ గౌడ్ ,అవుట్ల లక్ష్మణ్, వాల్గోటు నరేష్ ,శివ శ్రీనివాస్, నత్తి నర్సయ్య, చేపూరి రాము, ద్యావనపల్లి గణేష్, నారోజు కిరణ్ ,చెట్లపల్లి దేవేందర్ గౌడ్, మణిదిప్, పుల్ల చిన్న గౌడ్,బి శరత్ రావు లతో పాటు. ప్రత్యేక ఆహ్వానితులు మంత్రి అంజయ్య గురుస్వామి, కోట బుచ్చి గంగాధర్, కున గోవర్ధన్, కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, మహాజన్ నరసింహులు లను కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కమిటీ అహర్నిశలు కృషి చేస్తు భక్తులకు ఎలాంటి ఇక్కట్లు కలగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

## ముందస్తు సర్పంచుల అరెస్టు



**చురకలు విలేకరి, మల్లాపూర్,మార్చి 17 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో రుణమాఫీ కాలేదని దరఖాస్తు ఇచ్చేందుకు వెళ్తున్న మాజీ సర్పంచులతో పాటు రైతులను ముందస్తు పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న రుణమాఫీ రైతులకు కాలేదని, తమ సమస్యను పరిష్కారం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కు కలిసి ప్రజావాణిలో వినతిపత్రం అందజేయడం తప్పా అని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు విధాలుగా విమర్శించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ లు భూక్య గోవింద్ నాయక్, వనతడపుల నాగరాజు, షేక్ హైదర్ తదితరులున్నారు.

## పదవి విరమణ పొందుతున్న హోంగార్డ్ రాములుకు ఆత్మీయ వీడ్కోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :** జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తమను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, ఆర్ఐ కిరణ్ కుమార్, ఆర్ఎస్ఐ సుమన్ పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 17 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖ పై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# రైతు రుణమాఫీ పూర్తి అయిందని అబద్ధపు ప్రచారాలు

**-సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారు?**
**-అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేసే ఆలోచన ఉందా?**
**-రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 17 :**
రైతు రుణమాఫీ పూర్తి అయిందని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని, అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేసే ఆలోచన ఉందా అని రైతు ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ ఇకనైనా వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు., రైతు రుణమాఫీ అయిందని చెప్పి అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నవి, కానీ వాస్తవిక పరిస్థితులు క్షేత్రస్థాయిలో వేరేలా ఉన్నాయని ఒకసారి గ్రామస్థాయిలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించిన విధంగా రైతు పాలన కార్యక్రమం నిర్వహించి వాస్తవిక పరిస్థితులు తెలుసుకున్నట్లయితే ఇంకా రుణమాఫీ కానీ రైతుల వివరాలు తెలుస్తాయన్నారు. రైతులకు న్యాయం చేసిన వారవుతారని అబద్ధపు మాటలతో కాలం వెళ్లడం సరికాదని, ఇప్పటివరకు ఎంత ఋణ మాఫీ అయినది ఎవరికి అయినది తెలియజేయగలరనీ డిమాండ్ చేశారు. రుణమాఫీ ఎంత మంది రైతులకు అయింది ఇంకా ఎంత మంది రైతులకు రుణ మాఫీ కావాల్సింది ఉంది. జిల్లాలోని రైతులకు 60 శాంతం మాత్రమే రుణ మాఫీ అయినది ఇంకా 40శాతం రుణ మాఫీ కావాల్సి ఉందని, ఇప్పటివరకు అయినా రుణమాఫీ ఇంకా మిగిలిన ఋణ మాఫీ ఎప్పటివరకు చేస్తారో తెలుపగలరని రైతులు డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్నటువంటి రుణాలు లక్ష రూపాయల లోపు ఉన్న రైతులు ఉన్నారు రెండు లక్షల రూపాయల లోను తీసుకున్న రైతులు ఉన్నారని,గతంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష రూపాయల లోపున్న రైతులకు ఒకేసారి రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చారని,లక్ష రూపాయల లోపు ఉన్న రైతులకు 60శాతం మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. ఇంక రెండు లక్షల లోన్ తీసుకున్న రైతులకు కూడా ఇలానే 60శాతం రుణమాఫీ అయిందని, వారు హామీ ఇచ్చిన ప్రకారం లక్ష రూపాయల లోపు లోను తీసుకున్న వారికి కూడా ఒకే విడతలో రుణమాఫీ చేయలేదు కనీసం ఎప్పుడు చేస్తారో ఇకనైనా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి వారి మాటలలో ఎప్పుడూ చేస్తారో ఎలాంటి స్పష్టమైన హామీ లేదు ఇప్పుడు చేస్తాం అప్పుడు చేస్తాం అంటూ కాలయాపన చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్నె రాజేందర్ రెడ్డి, ఇప్ప రాజేందర్ రెడ్డి, తురగ శ్రీధర్ రెడ్డి, రాగుల లింగారెడ్డి, నోముల నర్సింహారెడ్డి, చందు,లక్ష్మారెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కాంగ్రెస్ నాయకునిపై దాడి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 17 :** కమాన్ పూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన యూసుఫ్ (లల్లు) అదే పార్టీకి చెందిన నాయకులు సోమవారం సాయంత్రందాడి చేశారు. అదే గ్రామానికి చెందిన కృష్ణమూర్తి మరియు గట్టయ్య తమ ఇంటికి వచ్చి దాడి చేసినట్లు లల్లు తెలిపారు. కాగా ఇటీవలే సోషల్ మీడియాలో లల్లు పోస్టులు పెట్టడంతో ఆ పోస్టుల గురించి అడిగేందుకు వెళ్లామని గడప కృష్ణమూర్తి మరియు దాసరిగట్టయ్య తెలిపారు. తాను ఇఫ్తార్ విందు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్ళగా తమపై దుర్భాషలాడుతూ దాడి చేశారని లల్లు పేర్కొన్నారు. దీంతో తమ మూతిపై గుద్దడంతో రక్తస్రావమైందని లలిత తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ ఇరువర్గలవారు వెళ్లారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది. దీనిపై గోకుల్ నగర్ కు వెళ్లి స్థానిక ఎస్సై విచారణ జరిపారు.కాగా కొందరు బడా కాంగ్రెస్ నాయకులు గ్రూపులుగా తయారుచేసి గొడవలకు కారణమవుతున్నారు. కమాన్ పూర్ కాంగ్రెస్ లో ఇప్పటికే గ్రూపులు తయారై గొడవలు మొదలై ముదిరి పాకాన పడుతున్నాయి. ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని గ్రూపు తగాదాలను రూపుమాపేలా చూడాలని కిందిపై కార్యకర్తలు కోరుతున్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి



**-ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-మొత్తం 113 దరఖాస్తుల రాక**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 17 :** ప్రజావాణిలో వచ్చే అర్జీల కు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖకు 49, సిరిసిల్ల మున్సిపల్ కు 11, ఉపాధి కల్పన శాఖకు 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, విద్యాశాఖ కు 4, సర్వే శాఖ, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయం, ఎస్డీసీకి మూడు చొప్పున,నీటి పారుదల శాఖ, వేములవాడ మున్సిపల్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, కార్మిక శాఖ, ఇంటర్మీడియట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, ఎస్పీ ఆఫీస్, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో ముస్తాబాద్, కోనరావుపేట, గిరిజన అభివృద్ధిశాఖ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, ఈడీఎం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా పంచాయతీ అధికారి, దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## వెల్గటూర్ ఎఎంసి
# పాలకవర్గం అధ్యయన యాత్ర



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఇతర రాష్ట్ర ల్లోని మార్కెట్ యార్డులను పరి శీలించి అధ్యయనం చేయడానికి ఆదివారం బయలుదేరి వెళ్ళింది.ఎఎంసి చైర్పర్సన్,గుండాటి గోపి కా జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ జి, తిరుపతి, డైరెక్టర్లు,అధికారులు ఈ అధ్యయన యాత్రకువెళ్లారు.సోమవారం విజయవాడ, మార్కెట్ యార్డును సందర్శించి, పరిశీ లించి అనంతరం గుంటూరు లో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కు వెళ్లి వివిధ రకాలదాన్యం కొనుగో ళ్లపై అక్కడి అధికారులతో కలిసి అధ్యయనంచేసినట్లుతెలిపారు.

